రాష్ట్ర ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన కేసీఆర్



రసూల్‌పురా: ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర స్థాపనే లక్ష్యంగా ఏర్పడిన బీఆర్‌ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిందని కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యురాలు అనిత ప్రభాకర్ అన్నారు. పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం అన్నానగర్ తెలంగాణ చౌక్‌లోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలలు వేసి మాట్లాడారు. 2001న కొండా లక్ష్మణ్ బాపూజీ నివాసంలో పార్టీ ఆవిర్భవించిందని కేసీఆర్ తెలుగుదేశం పార్టీని వీడి మేధావులతో కలిసి పార్టీని ఏర్పాటు చేశారని చెప్పారు. నిధులు, నియామకాలు, నీళ్ల నినాదంతో ఏర్పడిన ప్రత్యేక తెలంగాణలో ప్రజలకు పదేళ్లలో కేసీఆర్ ఎంతో సంక్షేమ పథకాలు అందజేశారన్నారు. రెండేళ్ల క్రితం టీఆర్‌ఎస్‌ను బీఆర్‌ఎస్‌గా మారుస్తూ తీర్మానించారన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు కొరమీను శ్రీనివాస్, కనకయ్య. శేఖర్, సన్నీ, సుదర్శన్ పాల్గొన్నారు.

అడ్డగుట్టలో..

అడ్డగుట్ట: బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి నేతృత్వంలో అడ్డగుట్ట చంద్రయ్య హోటల్ వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా పార్టీని నెలకొల్పి స్వరాష్ట్ర కలను సాకారం చేసి బంగారు తెలంగాణగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అసలు స్వరూపం నాలుగు నెలలు గడవకముందే బయటపడిందని, కాంగ్రెస్ పార్టీ కేవలం మాటల ప్రభుత్వమేనని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో లింగాని శ్రీను, నక్క మధు, సత్తయ్యగౌడ్, మనోహర్, శ్రీనివాస్‌గౌడ్, వసంత, నర్సింగ్ పాల్గొన్నారు.

కృష్ణమూర్తి, సత్యనారాయణ సేవలు మరువలేని



చిత్రపటాల వద్ద నివాళి అర్పిస్తున్న సంఘం నాయకులు

లాలాపేట: తెలంగాణ వంజరి సంఘం యాదాద్రి పాలకమండలి సభ్యులు సారంగ్ కృష్ణమూర్తి, ట్రస్టు బోర్డు సభ్యులు లవంగూ సత్యనారాయణ సంఘం అభివృద్ధికి పాటు పడ్డాదార పలువురు కొనియడారు. శనివారం సంఘం కార్యాలయంలో నిర్వహించిన సారంగ్ కృష్ణమూర్తి, లవంగూ సత్యనారాయణ సంతాప సభలో వారి చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. వంజరి సంఘం అభివృద్ధి కోసం వారు చేసిన సేవలను చిరస్మరణీయమని రాబోయే రోజుల్లో వారి నాయకత్వాన్ని కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాలేరు నరేందర్, కందారి వెంకటేశం, కాలేరు అమరేందర్, సాల్వేరు ముత్తయ్య, కాలేరు విశ్వనాధం, సురేందర్, రామోజీ, అంజనేయులు,సత్యం, కరిపె ప్రవీణ్, రాజు పాల్గొన్నారు.

'స్వచ్ఛ ఆటో'ల్లోనే చెత్త వేయాలి

అడ్డగుట్ట: బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానా విధిస్తామని జీహెచ్‌ఎంసీ సికింద్రాబాద్ సర్కిల్ మెడికల్ ఇన్‌స్పెక్టర్ రజినికాంత్ హెచ్చరించారు. శనివారం జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో అడ్డగుట్టలోని తుకారాంగేట్, వెంకట్‌నగర్, సాయినగర్ తదితర ప్రాంతాల్లో ఇంటింటికీ తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రజినికాంత్ మాట్లాడుతూ.. చాలా ప్రాంతాల్లో కొందరు ఎక్కడ పడితే అక్కడ, రోడ్డు, బహిరంగ ప్రదేశాల్లో చెత్తా చెదారాన్ని పారబోస్తున్నారని ఇలా చేయడంతో స్థానికులు ఇబ్బందులకు గురవుతారన్నారు. ఇళ్ల వద్దకు వచ్చే ఆటోల్లోనే చెత్తను వేయాలని సూచించారు. రోడ్ల పక్కన చెత్త వేసినా.. బహిరంగ ప్రదేశాల్లో మూత్రవిసర్జన చేసినా జరిమానా విధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూసీడీ సీఓ ఉమా, ఎస్‌ఎఫ్‌ఏ అఖిల్, ఖాజా, భాషా, గోపికృష్ణ, జేమ్స్, ఆర్పీలు స్వరూప, భాగ్యలక్ష్మి, సునిత, జమున పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరికలు



రసూల్‌పురా: కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ఆధ్వర్యంలో పలువురు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. తిరుమలగిరి జయలక్ష్మి గార్డెన్‌లో జరిగిన కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జి మైనంపల్లి హన్మంతరావు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మైనంపల్లి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. అరుణ్ యాదవ్, దయామణి, అశోక్, మాధవి, విజయ్, ముఖేష్ యాదవ్, అశోక్, దాల్‌రాజు, జగదీష్, రాములు, రాజు, అనురాధ, చంద్ర, మాధవి కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి పల్లే లక్ష్మణ్‌గౌడ్, మర్రి అమరేందర్ రెడ్డి, జమీల్, ముప్పిడి గోపాల్, దేవుడు, ముప్పిడి మధుకర్ పాల్గొన్నారు.

తిరుమలగిరిలో శ్రీగణేష్ ప్రచారం



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న శ్రీగణేష్

రసూల్‌పురా: గత 30 ఏళ్లుగా పాలకుల నిర్లక్ష్యానికి గురైన తిరుమలగిరి విలేజ్ ప్రజలు కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ కంటోన్మెంట్ నియోజకవర్గ అభ్యర్థి శ్రీగణేష్ తెలిపారు. శనివారం ఏడో వార్డు తిరుమలగిరి విలేజ్‌లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు తాగునీరు, రోడ్లు ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదుసార్లు ఒకే నాయకుడికి పట్టం కట్టడంతో సమస్యలు పట్టించుకోలేదని ఈ సారి మార్పు కోరుతూ తనకు ఓటు వేసి గెలిపిస్తే దశలవారీగా సమస్యలన్నీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

సికింద్రాబాద్‌లో గెలుపు ఖాయం

బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్



ప్రచారం చేస్తున్న పద్మారావు, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్

బన్సీలాల్‌పేట్: సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ జెండా ఎగరడం ఖాయమని ఆ పార్టీ అభ్యర్థి పద్మారావుగౌడ్ ధీమా వ్యక్తం చేశారు. సనత్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గం బన్సీలాల్‌పేట్ డివిజన్‌లో శనివారం ఆయన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మారావు మాట్లాడుతూ.. గత పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో హైదరాబాద్ నగరం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో నగర ప్రజలు బీఆర్‌ఎస్‌కు అత్యధిక స్థానాలు కట్టబెట్టారని పేర్కొన్నారు. సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలో 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఐదుగురు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్నారని ఈ నేపథ్యంలో తమ గెలుపు ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ బూటకపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. నగరంలో బీఆర్‌ఎస్ పాలనలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, దళిత బంధువు వంటి అనేక కార్యక్రమాలను అమలు చేసిందన్నారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి కనిపించడం లేదనే విషయాన్ని ప్రజలు గుర్తించారని ఎంపీగా ప్రాతినిధ్యం వహించిన కిషన్‌రెడ్డి సికింద్రాబాద్ అభివృద్ధికి చేసిందేమీ లేదన్నారు. అంతకు ముందు పద్మారావు, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, కార్పొరేటర్ కె. హేమలతతో కలిసి బన్సీలాల్‌పేట్, బోయిగూడ, గాంధీనగర్, పొట్టి శ్రీరాములు నగర్ తదితర ప్రాంతాల్లో ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారంలో బీఆర్‌ఎస్ నాయకులు ప్రేమ్, కిరణ్ గౌడ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ కంది శైలజ

బౌద్ధనగర్‌లో ప్రచారం..

బౌద్ధనగర్: సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కు మద్దతుగా కార్పొరేటర్ కంది శైలజ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ పాలనలోనే ప్రజలు సంతోషంగా ఉన్నారని, ప్రస్తుత మోసపూరిత కాంగ్రెస్ హయాంలో ప్రజలందరూ సమస్యల నడుమ కొట్టుమిట్టాడుతున్నారన్నారు. ఈ సారి పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో రాజేష్, మానసగౌడ్, బళ్ల గీత, సుజాత పాల్గొన్నారు.

కిషన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

మర్రి శశిధర్‌రెడ్డి



అపార్టుమెంట్ వాసులతో మాట్లాడుతున్న కావ్యాకిషన్‌రెడ్డి

సనత్‌నగర్: పదేళ్లలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ తీసుకు వచ్చిన సంస్కరణలు, సంక్షేమ పథకాలను గడప గడపకూ తెలియపరిచి సికింద్రాబాద్ లోక్‌సభ బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాల్సిందిగా మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం జరిగిన సనత్‌నగర్ నియోజకవర్గ బీజేపీ నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో మరోసారి కిషన్‌రెడ్డి అత్యధిక మెజార్టీ సాధించేలా నాయకులు, కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలన్నారు. ముఖ్యంగా గడప గడపకూ ప్రచారంపై దృష్టి పెట్టాలన్నారు. బీజేపీ సిద్ధాంతాలు, నరేంద్ర మోదీ సాధించిన విజయాలను ఇంటింటికీ తెలుపాలన్నారు. ప్రచారం చేస్తున్న ప్రతి అంశాన్నీ సోషల్ మీడియాలో వచ్చేలా చూడాలన్నారు. మేధావులు, పార్టీ సానుభూతిపరులను కూడా ప్రచార కార్యక్రమాల్లో భాగస్వాములవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేత మర్రి పురురవరెడ్డి, మాజీ కార్పొరేటర్ వసంతయాదవ్, తారాచంద్, నరేందర్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రవీణ్‌గౌడ్, నర్సింగ్‌యాదవ్, అంబాల ఈశ్వర్‌బాబు, వంశీకృష్ణ, గుంటి సత్యనారాయణ, ఎం.రఘునాథ్‌గౌడ్, సురేందర్‌రెడ్డి, వికాస్, నరేష్, పార్శి పరమేష్ పాల్గొన్నారు.



ముఖ్య నేతల సమావేశంలో మర్రి శశిధర్‌రెడ్డి

తార్నాకలో కావ్యారెడ్డి ప్రచారం..

లాలాపేట: పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సతీమణి కావ్యాకిషన్‌రెడ్డి శనివారం తార్నాకలో మాజీ మేయర్ బండా కార్తీకరెడ్డితో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత పదేళ్ల నరేంద్రమోదీ ప్రభుత్వంలో కిషన్‌రెడ్డి పర్యాటక శాఖ మంత్రిగా సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో అనిత, అనూష, సత్యవతి, శ్రీనివాస్, శశాంత్, రాజశేకర్, రామ్మోహన్‌రావు, కృష్ణారెడ్డి, దళిత కృష్ణ పాల్గొన్నారు.

కంటోన్మెంట్‌లో కేంద్ర ఎన్నికల అధికారుల పర్యటన



కంటోన్మెంట్: పార్లమెంట్ ఎన్నికల కేంద్ర పరిశీలకురాలు ప్రియాంక శుక్లా శనివారం కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానాన్ని సందర్శించారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలోని కంటోన్మెంట్ అసెంబ్లీకి సంబంధించి వెస్లీ కాలేజీ ఆవరణలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ను రిటర్నింగ్ అధికారి మధుకర్ నాయక్‌తో కలిసి పరిశీలించారు. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 232 పోలింగ్ కేంద్రాలు ఉండగా, అందుకు సంబంధించి 232 ఈవీఎంలు, పార్లమెంట్ స్థానానికి సంబంధించి మరో 232 ఈవీఎంలు స్ట్రాంగ్‌రూమ్‌కు చేరాయి. కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి సంబంధించి మొత్తం 24 మంది నామినేషన్లు వేయగా, పరిశీలన అనంతరం 21 మంది నామినేషన్ పత్రాలను ఆమోదించారు. ఈ నెల 29 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంది. ఉప సంహరణల తర్వాత కూడా 15 మంది కన్నా ఎక్కువ అభ్యర్థులు బరిలో ఉంటే ఒక్కో పోలింగ్ కేంద్రానికి రెండేసి ఈవీఎంలు అవసరమవుతాయి. అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు తెలిపారు. ఈ పర్యటనలో అధికారులు దేవేందర్, ఉమాశంకర్, ఫణికుమార్, రమణ, నర్సింగ్ రావు పాల్గొన్నారు.

రైల్వే ఈ-టికెట్లు విక్రయిస్తున్న ఇద్దరిపై కేసు

అడ్డగుట్ట: నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా రైల్వే ఈ-టికెట్లు విక్రయిస్తున్న ఇద్దరిపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నెల 26న ఉదయం 9.30 సమయంలో రైల్వే పోలీసులు భరత్‌నగర్ రైల్వే స్టేషన్‌లో తనిఖీలు చేస్తుండగా రైల్వే ఈ-టికెట్ విక్రయాలకు పాల్పడుతున్న ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకుని వారి నుంచి ఒక తత్కాల్ సేవా కౌంటర్ టికెట్ (విలువ రూ. 6,150)ను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేశారు.

‘కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌కు డిపాజిట్లు దక్కవు’



సమావేశంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

బౌద్ధనగర్: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీల అభ్యర్థులకు డిపాజిట్లు కూడా రావని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి అన్నారు. శనివారం బౌద్ధనగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నీతి నిజాయితీతో పని చేస్తున్న బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు అందడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రజలకు జనాకర్షణ పథకాలు ప్రవేశపెట్టి ఎవరికీ లబ్ధి చేకూర్చలేదన్నారు. సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ పదివేల డబుల్ బెడ్రూమ్‌లు కట్టివ్వకపోతే ఓట్లు అడగనని చెప్పారని కేవలం 500 ఇళ్లు మాత్రమే కట్టించి చేతులు దులుపేసుకున్నాడన్నారు. ప్రజలందరూ తిరగబడే రోజు దగ్గరలోనే ఉందని, ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌లకు గుణపాఠం తప్పదన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు రవి ప్రసాద్ గౌడ్, రాజభూపాల్, తుటిపల్లి రవి, విద్యాసాగర్, నాగేశ్వర్‌రెడ్డి, కనకట్ల హరి, సాయిదత్తు, మహేష్, రాజేష్, హనుమంతు, రాజేశ్వర్, శ్రీనివాస్, సతీష్ పాల్గొన్నారు.

బేగంపేటలో పోలీసుల కవాతు



సనత్‌నగర్: లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా శనివారం బేగంపేట పోలీసులు కవాతు నిర్వహించారు. బేగంపేట ఏసీపీ గోపాలకృష్ణమూర్తి, ఇన్‌స్పెక్టర్ రామయ్య, డీఐ మల్లేశం ఆధ్వర్యంలో ఆర్మ్‌డ్ బలగాలు బ్రాహ్మణవాడీ, ఓల్డ్‌కస్టమ్స్‌బస్తీ, మయూరిమార్గ్, ప్రకాష్‌నగర్ ప్రాంతాల్లో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ప్రతిఒక్కరూ నిర్భయంగా ఓటు వేసి ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల వేళ ఎలాంటి అలజడులు సృష్టించే ప్రయత్నం చేస్తూ కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వికలాంగుల హామీని అమలు చేయండి



ఉస్మానియా యూనివర్సిటీ: కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న వికలాంగుల పింఛను రూ.6 వేలకు పెంచాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ డిమాండ్ చేశారు. శనివారం ఓయూ క్యాంపస్ టెక్నాలజీ కాలేజీ ఆడిటోరియంలో వీహెచ్‌పీఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. కార్యక్రమానికి జంగయ్య అధ్యక్షత వహించగా మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రూ.6వేల పింఛన్ పెంచకుంటే ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో గోపాల్‌రావు, అందే రాంబాబు, మంగమ్మ పాల్గొన్నారు.

ముగిసిన ఆలయ వార్షికోత్సవాలు



ఆలయ ట్రస్టీ నాగులూరి సాయిబాబాను సన్మానిస్తున్న భక్తులు

చిలకలగూడ : చిలకలగూడ సాయిబాబా సమేత బాలాంజనేయస్వామి ఆలయ 71వ వార్షికోత్సవాలు భక్తిశ్రద్ధలతో ముగిసాయి. ఐదు రోజుల పాటు నిర్వహించిన వేడుకల్లో స్వామివారు పలు అలంకరణల్లో భక్తులకు దర్శనమిచ్చారు. బాలాంజనేయస్వామికి శనివారం పుష్పాలు, తమలపాకులతో అలంకరించి బాజా భజంత్రీలు, మేళతాళాలు, వేదపండితులు మంత్రోచ్చారణ నడుమ సుప్రభాత సేవ, సింధూర అలంకరణ, నిజాభిషేకం, సామూహిక విష్ణుసహస్రనామ పారాయణం, వేదస్వస్తి, ఉత్సవ పరిసమాప్తి తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు భక్తులు ఆలయ ట్రస్టీ నాగులూరి సాయిబాబాను సన్మానించారు. ఆలయ వార్షికోత్సవాలను విజయవంతం చేసిన ఆధ్యాత్మికవేత్తలు, భక్తులు, స్థానిక ప్రజలు, పలు విభాగాల అధికారులు, సిబ్బందికి ఆలయ ట్రస్టీ సాయిబాబా కృతజ్ఞతలు తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE I JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT: AT SECUNDERABAD
O.S.No.219 OF 2024

Between:
M.Hymavathi & another ....Plaintiff
and
The Tahsildar, Marredpally Mandal, Secunderabad & All concerned ...Defendants

To,
1) The Tahsildar, Marredpally Mandal, Secunderabad
2) All concerned

Take notice that the Plaintiffs 1 & 2 have filed the above suit for declaration to declare the Plaintiffs 1 & 2 as the legal heirs and successors to the estate of Late M.V.Dinakar S/o. Late Dr.M.B.I Sarma, in respect of suit schedule properties.
The above suit is posted on 06/05/2024 at 10:30 AM for your appearance. You are hereby informed to appear before the Hon'ble 1st Junior Civil Judge, C.C.C. at Secunderabad, on 06/05/2024 at 10:30 AM. That inspite of this court notice if you fail to appear before the court the matter will be decided exparte.

By the order of court.
Sd/- K.Nagendranath Rao, Prasanna Kumari
Advocates
(Counsel for Plaintiffs)

రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించండి



ప్రచారంలో పాల్గొన్న మౌనికారెడ్డి, కార్పొరేటర్ మహేశ్వరిశ్రీహరి

సనత్‌నగర్: నిరంతరం ప్రజల గురించి ఆలోచించే బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపుతోనే మల్కాజిగిరి అభివృద్ధి సాధ్యమని లక్ష్మారెడ్డి తనయ మౌనికారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని బేగంపేట డివిజన్ మాతాజీనగర్‌లో శనివారం ఆమె కార్పొరేటర్ టి.మహేశ్వరిశ్రీహరితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలకు న్యాయం జరిగిందన్నారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవడం అందరి బాధ్యత అన్నారు. ప్రచారంలో శ్రీహరి, నరేష్ పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య రక్షణ విద్యార్థుల బాధ్యతే



ప్రొ.యోగేంద్రయాదవ్

ఉస్మానియా యూనివర్సిటీ: ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత విద్యార్థులదేనని జేఎన్‌యూ విశ్రాంత అధ్యాపకులు ప్రొ. యోగేంద్ర యాదవ్, ప్రొ.సుకుమార్ నారాయణ అన్నారు. శనివారం వామపక్ష, దళిత బహుజన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆర్ట్స్ కాలేజీ 121వ తరగతి గదిలో భారతదేశ ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలకు సవాళ్లు అనే అంశంపై జరిగిన సదస్సులో ప్రొ.యోగేంద్ర యాదవ్ మాట్లాడారు. 75 ఏళ్లుగా సజావుగా సాగిపోతుతన్న భారత ప్రజాస్వామ్య, రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేయాలనుకునే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజాస్వామ్య, రాజ్యాంగ పరిరక్షణకు అవసరమైతే ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు.

బీజేపీ పథకాలను ప్రజలకు వివరించండి



చిలకలగూడ : బీజేపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, చేపట్టిన సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ బీజేపీ అభ్యర్థులను గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ సికింద్రాబాద్ అభ్యర్థి కిషన్‌రెడ్డి కోరారు. శనివారం తనను కలిసిన ఎంసీఆర్ ప్రజాసేవ అధ్యక్షుడు, బీజేపీ నాయకుడు మ్యాకల చంద్రశేఖర్‌కు ‘ప్రజలకు నివేదిక’ పుస్తకాన్ని అందించి, తన హయాంలో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి విజయానికి తనవంతు కృషి చేస్తానని మ్యాకల చంద్రశేఖర్ పేర్కొన్నారు.

రైల్లోంచి జారిపడి వ్యక్తి మృతి

అడ్డగుట్ట: రైలులో నుంచి ప్రమాదవశాత్తు కిందపడి ఓ వ్యక్తి మృతి చెందాడు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని వీరాపురంకు చెందిన పీశం రాంబాబు(33) డెకరేషన్ పని చేస్తుంటాడు. ఈ నెల 14న నగరంలోని బోయిన్‌పల్లిలో డెకరేషన్ పని నిమిత్తం తన అన్నదమ్ములతో కలిసి వచ్చాడు. పని అనంతరం తిరిగి ఈ నెల 26న రాత్రి 10.30 సమయంలో ముగ్గురు అన్నదమ్ములు తమ స్వగ్రామానికి వెళ్లేందుకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వచ్చారు. ప్లాట్‌ఫామ్ నెం-08లో జనరల్ కంపార్ట్‌మెంట్‌లో ఎక్కారు. మధ్యరాత్రి సమయంలో ప్రమాదవశాత్తు రైలులో నుంచి రాంబాబు జారిపడడంతో అక్కడికక్కడే మృత చెందాడు.

మరో ఘటనలో అనారోగ్యంతో..

అడ్డగుట్ట: అనారోగ్యంతో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన జీఆర్పీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే పోలీసుల వివరాల ప్రకారం.. ఈ నెల 26న రాత్రి 8 గంటల సమయంలో గౌడవెల్లి రైల్వే స్టేషన్‌లోని ఫామ్ నెం-02లో సుమారు 55-60 ఏళ్ల మధ్య వయస్సున్న గుర్తు తెలియని వ్యక్తి అపస్మారకస్థితిలో పడి ఉన్నాడు. గమనించిన రైల్వే పోలీసులు వెళ్లి చూడగా మృతి చెందినట్లు గుర్తించి మృతదేహన్ని గాంధీ మార్చురీకి తరలించారు.

ఓటు హక్కును వినియోగించుకోండి



ఓయూలో అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఉస్మానియా యూనివర్సిటీ: రాబోవు ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. శనివారం ఓటుపై అవగాహన కల్పించేందుకు స్వీప్ ప్రతినిధులు ఓయూను సందర్శించారు. ఎన్నికల బూత్ వద్ద ఓటర్లకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించిన్నట్లు జీహెచ్‌ఎంసీ అర్బన్ కమ్యూనిటీ డిప్యూటీ ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీనాథ్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకుంటేనే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుందన్నారు. కార్యక్రమంలో ప్రేమ్‌చందర్‌రెడ్డి, ఉమా, శ్రీవాణి, వరుణ పాల్గొన్నారు.

బుడత.. విజేత



సూపర్ టాలెంటెడ్ కిడ్ నిర్వహించిన పోటీల్లో నగరానికి చెందిన జయలక్ష్మి-సాయి శంకర్ దంపతుల కుమారుడు చిన్నారి కొప్పరపు నాగవెంకట అభిరామ్ ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో సూపర్ టాలెంటెడ్ కిడ్ టైటిల్ గెలుచుకున్నాడు.

–సాక్షి, సిటీబ్యూరో

సమ్మర్ స్పోర్ట్స్ క్యాంప్ ప్రారంభం



సమ్మర్ క్యాంప్ ప్రారంభోత్సవంలో అధికారులు


లాలాపేట: తార్నాక డివిజన్ లాలాపేటలోని ప్రొ. జయశంకర్ స్టేడియంలో జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో సమ్మర్ స్పోర్ట్స్ కోచింగ్ క్యాంప్ శనివారం ప్రారంభమైంది. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వేళలలో షటిల్ బ్యాడ్మింటన్, కరాటే, యోగా, వెయిట్ లిఫ్టింగ్, క్రికెట్ తదితర విభాగాల్లో ఉచితంగా శిక్షణ ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అడిషినల్ కమిషనర్ యాదగిరి, స్పోర్ట్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

'మంచి పుస్తకం' 20 ఏళ్ల వేడుక

లాలాపేట: 'మంచి పుస్తకం' ఆవిర్భవించి 20 ఏళ్లు కావస్తున్న సందర్భంగా శనివారం తార్నాకలోని సెయింట్ ఆన్స్ జనరలేట్‌లో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. తెలుగు భాషలో చిన్నపిల్లలకు ఇష్టమైన కథలు, సైన్స్ అంశాలపై పుస్తకాలను గత 20 ఏళ్ల నుంచి తీసుకొస్తున్నట్లు మంచి పుస్తకం మామయ్య, ట్రస్టీ సురేష్ కోసరాజ సురేష్ తెలిపారు. నేటితరం పిల్లలు తెలుగు భాషను బాగా నేర్చుకోవడం చదవడానికి తాము ఈ కథల పుస్తకాలను పబ్లిష్ చేస్తూ ప్రజల ముందుకు తీసుకువస్తున్నట్లు పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులతో కాకుండా పిల్లలకు పుస్తకాలతో స్నేహం ఏర్పడేలా చేయాలని నిర్వాహకులు తల్లిదండ్రులకు సూచిస్తున్నారు.



మైనర్ బాలుడి చేరదీత



అడ్డగుట్ట: రైల్వే స్టేషన్‌లో ఒంటరిగా సంచరిస్తున్న ఓ మైనర్ బాలుడిని చేరదీసి హోమ్‌కు తరలించారు రైల్వే పోలీసులు. ఆర్పీఎఫ్ ఎస్ఐ వెంకట్‌రెడ్డి వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫామ్ నం-1లో శుక్రవారం రాత్రి 10.30 గంటల సమయంలో ఓ మైనర్ బాలుడు అనుమానాస్పదంగా తిరుగుతున్నాడు. ఇది గమనించిన రైల్వే పోలీసులు వెంటనే సదరు బాలుడిని చేరదీయగా మధ్యప్రదేశ్‌కు చెందిన శుబం మెహ్రాగా గుర్తించి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సహకారంతో కాచిగూడలోని హోమ్‌కు తరలించారు.